# వకుళమాత ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం : టిటిడి చైర్మన్ శ్రీ బీ. ఆర్ నాయుడు













**తిరుపతి/పెన్ పవర్/జూలై 18**

పాతకాల్వ పేరూరు బండపై వెలసిన వకుళమాత ఆలయానికి భక్తుల రాక పెరుగుతోందని, ఈ ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని టిటిడి చైర్మన్ శ్రీ బీ ఆర్ నాయుడు తెలిపారు. పేరూరు వకుళామాత ఆలయాన్ని టీటీడీ చైర్మన్ శుక్రవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు అందుతున్న సౌకర్యాలు, క్యూ లైన్లు పరిశీలించారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన పనులపై నివేదిక తయారు చేయాలని టిటిడి అధికారులకు సూచించారు. తక్షణం చేపట్టాల్సిన పనుల వివరాలను తమ దృష్టికి తీసుకువస్తే టిటిడి బోర్డులో చర్చించి ఆమోదం తెల్పుతామన్నారు. అంతకుముందు ఆలయ అధికారులు, అర్చకులు చైర్మన్ కు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేపట్టి అమ్మవారి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శ్రీ జి. భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈవో శ్రీ గోపినాథ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న శాసన సభ్యులు, రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్





**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూలై 18**

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం శుక్రవారం శాసన సభ్యులు,రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ విచ్చేసారు. వీరికి జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ఘనంగా స్వాగతం పలికి స్వామి అమ్మవారి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం శ్రీ మృత్యుంజయ లింగం వద్ద స్వామి వారి తీర్థప్రసాదాలు, ఆలయ వేదపండితులచే వేద ఆశీర్వాదం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్,మహేష్, చిరంజీవి,సురేష్, లీలాధర్,పేట చిరంజీవి,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## డి యస్ పి శ్రీధర్‌ను సత్కరించిన రెడ్ క్రాస్ బృందం

**రక్తకేంద్రంకు సహకారం అందిస్తున్నందుకు కృతజ్ఞతలు**

**తలసేమియా బాధితులకు అండగా నిలవాలని విజ్ఞప్తి**




**కావలి పెన్ పవర్ (ఆర్సి ఇంచార్జ్) జులై 18**

కావలి సబ్ డివిజన్ పోలీసు అధికారి శ్రీధర్ ను కావలి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు శుక్రవారం కలసి జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు కావలి సబ్ డివిజన్ పరిధిలో రక్తదాన శిబిరాలు నిర్వహించి, తమ రక్తకేంద్రంకు అండగా నిలుస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తలసేమియా డే కేర్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పామూరు శ్రీధర్, గత ఆరు నెలలుగా తలసేమియా బాధిత చిన్నారులకు అందిస్తున్న సేవలను వివరించారు. ప్రతీ చిన్నారికి రెండు లేదా మూడు వారాలకు ఒకసారి ఉచితంగా రక్తం ఎక్కించడంతో పాటు, మందులు, పౌష్టిక ఆహారం దాతల సహకారంతో అందిస్తున్నామని వివరించారు. కావలి పట్టణంలోని వైద్యులు వారికి కావలిసిన స్కాన్, ఇతర పరీక్షలు ఉచితంగా చేస్తున్నారని తెలిపారు.తాము నిర్వహిస్తున్న తలసేమియా సందర్శించి భాధిత చిన్నారులకు అండగా నిలవాలని కోరారు. డి యస్ పి శ్రీధర్ స్పందిస్తూ, స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న రెడ్ క్రాస్ కు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, జనిగర్ల మనోహర్, గొట్టిపాటి మనోరమ, తలసేమియా డే కేర్ సెంటర్ సబ్ కమిటీ సభ్యులు కల్లయ్య పాల్గొన్నారు.

## వాకాడు ఏఎంసీ చైర్‌పర్సన్, వివిధ సొసైటీ అధ్యక్షులు నియామకం



**గూడూరు, పెన్ పవర్, జూలై 18**

గూడూరు నియోజకవర్గానికి చెందిన వాకాడు అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్‌పర్సన్‌గా కోట మండలం, దళితవాడకు చెందిన మర్రి ప్రమీల నియమితులయ్యారు. అదే విధంగా, తిన్నెలపూడి సొసైటీకి పలగాటి భాస్కర్ రెడ్డి, సిద్దవరం సొసైటీకి పాదార్తి కోటేశ్వర రెడ్డి, కొత్తపాళెం సొసైటీకి ఉచ్చురు రవీంద్ర రెడ్డి, చిట్టేడు సొసైటీకి చాపల శ్రీనివాసులు అధ్యక్షులుగా ఎంపికయ్యారు. తమకు ఈ అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్.పాశిం సునీల్ కుమార్, మాజీ కోట మండల పరిషత్ అధ్యక్షులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి లకు నూతన అధ్యక్షులు అభినందనలు తెలియజేశారు. స్థానికులకు పదవులు లభించడం సంతోషకరమని, ఎమ్మెల్యేను నమ్మిన వారికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

## వైకాపా నేతలపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు - ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

**గూడూరు, పెన్ పవర్, జూలై 18**

కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులపై కక్షసాధింపు చర్యలు చేపడుతోందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.శుక్ర వారం గూడూరు పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో వైసీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగినది. నియోజకవర్గ సమన్వయకర్త మేరిగ మురళి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి,ఆనం విజయకుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, 2027 ఎన్నికల్లో వైసీపీ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మాజీ సీఎం జగన్ ఇచ్చిన హామీ ప్రకారం ఈసారి కార్యకర్తలకు పూర్తి గుర్తింపు ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ మేరిగ మురళి మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వ కాలంలో అమలైన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఈ సమావేశంలో యల్లసిరి గోపాల్ రెడ్డి, చేవూరు విజయ్ మోహన్ రెడ్డి, జడ్పిటిసి యామిని, మహేంద్ర రెడ్డి ,భక్తవత్సల రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయ్ కుమార్ రెడ్డి, వాయుగండ్ల నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ప్రజలను దగా చేయడంలో ఆయన దిట్ట ..**

**వైయస్సార్సీపి కార్యకర్తలకు పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య...**






**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 18**



కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూళ్లూరుపేట వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం చిల్లకూరులోని వైయస్సార్సీపీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ పేరుతో పెళ్లకూరు మండలంలోని 24 పంచాయతీల్లో గల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మేనిఫెస్టోను గాలికి వదిలేసి చంద్రబాబు నాయుడు ఇష్టానుసారముగా రాష్ట్రాన్ని పాలిస్తున్నారని అన్నారు. ఆయన కుమారుడు రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రిగా కొనసాగుతూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని కొనసాగిస్తున్నారని ఎద్దేవ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్న ఇప్పటివరకు ఒక్క పథకాన్ని కూడా అమలు పరచకపోగా వైసీపీ ప్రభుత్వాన్ని, కార్యకర్తలను విమర్శిస్తూ వారిపై అక్రమ కేసులను బనాయిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకపోగా ఇప్పటివరకు రెండు లక్షల కోట్లు అప్పు చేసిన రాష్ట్రంలో ఎక్కడ సంక్షేమం కనబడటం లేదని విమర్శించారు. ఎన్నికల ముందు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని చంద్రబాబు నాయుడు కి, కూటమి ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తూ రాష్ట్రాన్ని దివాలా తీస్తున్నారని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని పేద ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం నాయకులు ఎమ్మెల్యేలు వాళ్ళ అనుచరులు ఇష్టానుసారంగా రాత్రి పగలు తేడా లేకుండా మట్టి ,గ్రావిల్, ఇసుకను అక్రమంగా దోచుకుంటూ కోట్ల రూపాయలు సంపాదించుకుంటూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో చలామణి అవుతున్నారని వారికి ప్రభుత్వ అధికారులు అండదండలు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యేలు దాచుకోవడం తప్పా నియోజకవర్గంలోని ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారికి అంద వలసిన సంక్షేమ పథకాలను గురించి పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆర్థిక పరిస్థితు లకు, ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పాలిటి పెన్నిధి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కామి రెడ్డి సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పిటిసి ప్రిస్కిల్లా, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఓబ్బు వెంకటరత్నం, మద్దాలి సోమశేఖర్ రెడ్డి, చంద్రయ్య నాయుడు, హరిబాబు రెడ్డి,వినోద్ రెడ్డి, రఘు నాయుడు, మోహన్ రెడ్డి,యాళ్ళు మోహన్, గెంజి మాతయ్య, సాగి జితేంద్ర, దయ కృష్ణ,నీలకంఠం బాబు, శాంతయ్య, పిలిమేటి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలు పరిష్కరిస్తూ .. - సుపరిపాలనలో తొలి అడుగు లో ఎమ్మెల్యే డా.పాశిం

**గూడూరు పెన్ పవర్,జూలై 18**





తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా చిట్టమూరు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా యల్లసిరి గ్రామంలో వికలాంగురాలైన ఓ అభిమాని ప్రత్యేకంగా ఎమ్మెల్యే ను కలుసుకొని తన అభిమానం వ్యక్తం చేయగా, ఆమెను ఎమ్మెల్యే డాక్టర్.పాశిం సునీల్ కుమార్ ఆత్మీయంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆర్వపాలెం గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులు ఎమ్మెల్యే ను కలిసి, వాహనాల రాకపోకల వల్ల రోడ్డు దాటుటకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని, అలాగే మెయిన్ రోడ్ నుండి పాఠశాల ప్రాంగణం వరకు రోడ్ మంజూరు చేయాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి, వీలైనంత తొందరగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ను స్థానికులు అభినందిస్తున్నారు.

## పొగాకు కొనడం లేదని రోడ్డెక్కిన సకలవీడు రైతులు

**రైతులను మభ్యపెడుతున్న ఐటిసి కంపెనీ ప్రతినిధులు**

**రోడ్డుపై పొగాకు తగలబెట్టిన రైతులు**



**బేస్తవారిపేట, పెన్ పవర్ జూలై 18**

బెస్తవారిపేట మండలంలోని సలకలవీడు గ్రామ రైతులు తాము పండించిన పొగాకు పంటను గత నాలుగు నెలలుగా కొనుగోలు చేయడం లేదని శుక్రవారం ఒంగోలు బేస్తవారిపేట రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఒంగోలు రోడ్డులో పొగాకు చెక్కులు రోడ్డు అడ్డంకు వేసి కొంత పొగాకును నిప్పు పెట్టి రైతులను నిరసన వ్యక్తం చేశారు. గతంలో ఐటిసి కంపెనీ ప్రతినిధులు రైతులకు ఐటీసీ నారు అప్పుజెప్పి అందులో వచ్చిన పంట మొత్తం కామే కొనుగోలు చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికొచ్చిన నాటునుండి ఇప్పటివరకు ఐటీసీ పొగాకు కొనుగోలు చేయకుండా నాణ్యత పేరుతో కొర్రీలు వేస్తున్నారని తెలిపారు. తాము కంపెనీ ప్రజలను సంప్రదిస్తే ఈరోజు కొంటాం రేపు కొంటామంటూ కాలయాపన చేస్తూ తమను ఆర్థిక ఇబ్బందులకు గురిచేయడంతో తాము రొడ్డెక్కి నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితిలో ఏర్పడ్డాయి అన్నారు. ఇప్పటికైనా ఐటిసి అధికారులు స్పందించి రైతుల వద్ద ఉన్న పొగాకును కొనుగోలు చేసి వెంటనే నగదు చెల్లించాలని రైతుల కోరుతున్నారు.

# అమరావతిలో పొట్టిశ్రీరాములు కాంస్య విగ్రహనిర్మాణానికి స్థల కేటాయింపుపై హర్షం వ్యక్తం చేసిన ఆర్యవైశ్యులు

## కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన ఆర్యవైశ్యులు.

## పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు.







**గుడ్లూరు, పెన్ పవర్, జులై 18:**

కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తూ రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతి వనం మరియు 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు కావలసిన సుమారు ఆరు ఎకరాల భూమిని మన రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు కూటమి ప్రభుత్వం అధికారికంగా అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక ట్రస్ట్ కు కేటాయించడం జరిగిందని, సోమవారం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ మంత్రి పొంగూరు నారాయణ ట్రస్ట్ అధ్యక్షులు దుండి రాకేష్ కు భూమి పత్రాలను అందించడం జరిగిందని తెలుపుతూ గుడ్లూరు ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఇది చాలా సంతోషించదగిన విషయమని, రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ గుడ్లూరు మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమరా మాల్యాద్రి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆ మహనీయులుకు పూలమాలలు వేసి, ఘన నివాళులను శుక్రవారం అర్పించారు. 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. అదేవిధంగా త్వరగా ఈ విగ్రహ నిర్మాణం కూడా పూర్తి జరగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామస్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అమరా మాల్యాద్రి, ఉపాధ్యక్షులు ఎయిర్టెల్ చిన్న, గుడ్లూరు మండల బిజెపి అధ్యక్షులు ఇన్నమూరి ప్రమీల సుధాకర్, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు , మాజీ మండల టీడీపీ అధ్యక్షులు మేకల మాల్యాద్రి, క్లస్టర్ ఇన్చార్జి పువ్వాడి వేణుగోపాల్, మాజీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు చిత్తారి మల్లికార్జున, గుడ్లూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఉన్నం వెంకటేశ్వర్లు, సర్పంచ్ పాలకీర్తి శంకర్, జన సైనికుడు సన్నిశెట్టి గిరిబాబు మరియు కూటమి పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంటల సాగుపై శిక్షణా కార్యక్రమం



**కొనకనమిట్ల పెన్ పవర్ జూలై 18**

ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగుపై మేలైన యాజమాన్య పద్ధతులపై జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శైలజ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం సిద్దవరం గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి కె. ప్రకాష్ రావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాలు విత్తనాల సరఫరా సహాయక కార్యక్రమాల గురించి రైతులకు వివరించారు.రైతులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.జిల్లా వనరుల కేంద్రానికి చెందిన వ్యవసాయ అధికారి ఎ.శైలజ మాట్లాడుతూ భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగించడం ఎంతో అవసరమని తెలిపారు. వరి, కంది, మినుము, మిరప వంటి పంటలలో విత్తనం వేసే దశ నుంచి పంట కోత వరకూ పాటించవలసిన మేలైన సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించి జీవన ఎరువుల ప్రాముఖ్యతను ప్రత్యేకంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఎ.ఇ.ఓ విక్రమ్, వి.ఎ.ఎ. చిన్నబాబు,గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో చంద్రబాబు అరాచక పాలన

### మండిపడ్డ మాజీ మంత్రి సురేష్

**పొదిలి, పెన్ పవర్, జూలై 18**

రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తుందని మాజీ మంత్రి, కొండేపి నియోజకవర్గ వైసిపి ఇన్ చార్జ్ ఆదిమూలపు సురేష్ తీవ్రంగా విమర్శించారు శుక్రవారం నాడు మండల కేంద్రమైన మర్రిపూడి గ్రామంలో బాబు షూరిటీ, మోసం గ్యారెంటీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు ప్రస్తుతం రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం ఆదాయంతో తమ జేబులు నింపుకొనే పనిలో ఉందని, అందువల్లనే రాష్ట్రంలో మద్యాన్ని ఏరులుగా పారిస్తూ, ఆంధ్ర రాష్ట్రాన్ని మద్యాంధ్రగా మార్చి వేసిందంటూ ఆయన విమర్శలు గుప్పించారు ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలు చేసిన చంద్రబాబు, వాటిన అడిగితే నాలుకలు కోస్తానని అనడం దుర్మార్గమైనందని ఆయన ఆక్షేపించారు రైతులకు గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతుంటే, చంద్రబాబు ప్రభుత్వం ఆ ఊసే పట్టించుకోవడం లేదంటూ సురేష్ మండిపడ్డారు చంద్రబాబు రాష్ట్రంలో సాగిస్తున్న అరాచకపు పాలనకు పోలీసులు కూడా వత్తాసు పలకడం మంచి పద్ధతి కాదని సురేష్ అన్నారు చంద్రబాబు మాయమాటలను నమ్మిన ప్రజలు అధికారమప్పగించారని, ప్రస్తుతం చంద్రబాబు పాలన చూసి, బాధపడుతున్నారని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో మర్రిపూడి మండల పరిషత్ అధ్యక్షులు వాకా వెంకటరెడ్డి, మండల వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్‌కు ప్రత్యేక అధికారులు

**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 18**

నాయుడుపేట మండలంలోని 19 పంచాయతీలకు సంబంధించిన 11 సచివాలయాలకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులను నియమించినట్లు నాయుడుపేట ఎంపీడీవో కే సురేష్ బాబు ప్రకటనలో తెలిపారు. మేనకూరు సచివాలయం ప్రత్యేక అధికారిగా ఎం పి డి ఓ కె సురేష్ బాబు, పూదూరు-తహసీల్దార్ ఎం. రాజేంద్ర,విన్నమాల-సి డి పి ఓ ఉమా మహేశ్వరీ, జువ్వలపాలెం-ఏ ఓ (ఎం పి పి )ఎ. సుబ్బారావు, భీమవరం-హౌసింగ్ ఎ ఈ శ్రీనివాసరావు, కాపులూరు ఆర్ డబ్ల్యూ ఎస్ ఎ ఈ జి.రంగస్వామి, పూడేరు-వ్యవసాయశాఖ అధికారి జి. గణేష్, గొట్టిప్రోలు-ఇరిగేషన్ ఎ ఈ ఈ బి. శ్రీనివాసరావు, అన్నమేడు ఎ పి ఓ ఎం. బాను ప్రియ, కల్లిపేడు-ఎ పి ఎం బి. ఉమాదేవి, కూచివాడ సచివాలయం ప్రత్యేక అధికారిగా ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ కె. మణెమ్మ లను నియమించినట్లు ఎం.పి.డి.ఓ తెలిపారు.సచివాలయ ప్రత్యేక అధికారులు ఆయా పంచాయతీల్లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ సక్రమంగా అమలు అయ్యేందుకు కృషి చేయాలని సూచించారు.

## పేద విద్యార్థులకు పలకలు, పుస్తకాలు పంపిణీ చేసిన ఉపాధ్యాయురాలు లక్ష్మీ శ్రీదేవి

### దాత లక్ష్మీశ్రీదేవికి ఘన సన్మానం చేసిన పాఠశాల బృందం.





**గుడ్లూరు, పెన్ పవర్, జులై 18:**

పిగిలి మనోహరం, లక్ష్మీ శ్రీదేవి దంపతులు పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రతి యేటా ఏదో ఒక సందర్భంలో తమ వంతు సహాయ సహకారాలను అందిస్తూ ఉంటారు. శుక్రవారం నాడు కూడా పేద విద్యార్థులకు పలకలు, రాత పుస్తకాలతో పాటు మరికొంత విద్యా సామగ్రిని చేవూరు ఎంపీపీఎస్ పాఠశాల నందు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న లక్ష్మీ శ్రీదేవి పంపిణీ చేసి తన ఉదారస్వభావాన్ని మరోమారు చాటుకున్నారు. వివరాలలోనికి వెళితే తెట్టు గ్రామంలోని యానాది కాలనీలో ఉన్న ఎం.పీ.పీ.ఎస్ పాఠశాల పేద విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.తిరుపతిస్వామి ఆధ్వర్యంలో విద్యా సామగ్రిని తన పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయురాలు లక్ష్మీ శ్రీదేవి బహుకరించారు. పాఠశాలలో చదువుతున్న మొత్తం 25 మంది విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధిని ఆకాంక్షిస్తూ పలకలు, రాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, బలపాలు, స్వీట్స్, బిస్కెట్స్ వంటివి విద్యార్థిని, విద్యార్థులకు ఆమె తన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆమె పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. తదనంతరం దాత ఎస్.ఎల్. శ్రీదేవి టీచర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.తిరుపతిస్వామి, సహోపాధ్యాయులు కె.హరి నారాయణ మరియు పాఠశాల విద్యా కమిటీ చైర్ పర్సన్ పద్మలు శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వీరితో పాటు పాఠశాల విద్యార్థులు కూడా విద్యా సామగ్రి దాత టీచర్ లక్ష్మి శ్రీదేవికి శుభాకాంక్షలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు ఉపాధ్యాయులు మనోహరం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి చంద్రబాబు పాలన అన్ని విధాల అవసరం

### తెలుగుదేశం నాయకులు స్పష్టం







**పొదిలి, పెన్ పవర్, జూలై 18**

చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాల ఎంతో అవసరం అని తెలుగుదేశం నాయకులు డాక్టర్ సయ్యద్ ఇమామ్ సా, డాక్టర్ స్వర్ణ గీత లు స్పష్టం చేశారు శుక్రవారం నాడు పొదిలిలోని వివిధ ప్రాంతాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇమాంస, స్వర్ణ గీత లు ఆయా వార్డుల్లోని ఇంటింటికి తిరిగి, రాష్ట్రంలోని తెలుగు దేశ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, వాటికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ ఇమాంస, డాక్టర్ స్వర్ణ గీత లు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలోకి తీసుకొని వెళుతున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు చంద్రబాబు ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు చురుగ్గా అమలు జరుగుతున్నాయని వారు చెప్పారు ఈ కార్యక్రమంలో దేశం నాయకులు చౌదరి, షేక్ బాషా, సుబ్బయ్య, పమిడి సురేష్, సుభాని, కంచర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చెంగాళమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ







**సూళ్లూరుపేట, పెన్ పవర్, జూలై 18**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లో శాకాంబరీ దేవి అలంకారంలో ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ శుక్రవారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ శ్రీ చెంగాళమ్మ అమ్మవారికి సారె సమర్పించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో సాదరంగా ఆహ్వానించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఆ చెంగాళమ్మ పరమేశ్వరి తల్లి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని దీవించారు. ఆలయ సిబ్బంది అమ్మవారు శాకాంబరీ దేవి అలంకారం సందర్భంగా గుడి ప్రాంగణాన్ని వివిధ రకాల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో ఆలయాన్ని బహు సుందరంగా తీర్చిదిద్దారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మంత్రముగ్ధులవుతున్నారు.

## సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పాదర్తి



**గూడూరు పెన్ పవర్, జూలై 18**

కోట మండలం సిద్దవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) చైర్మన్‌గా పాదర్తి కోటేశ్వరరెడ్డి నియమితులయ్యారు. గురువారం సొసైటీ కార్యాలయంలో ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న పాదర్తి, మూడు పర్యాయాలు మండల అధ్యక్షుడిగా, జిల్లా కార్యదర్శిగా, అనేక పదవులను నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో 10 సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా పని చేసిన ఆయన, తన ఆస్తులను అమ్ముకుని పార్టీ కోసం ఖర్చు చేసిన నాయకుడిగా పేరు పొందారు. చైర్మన్ పదవికి తనను ఎంపిక చేసిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఎమ్మెల్యే డా. పాశం సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల అభివృద్ధే తన లక్ష్యమని పాదర్తి స్పష్టం చేశారు.

## కొనసాగుతున్న మునిసిపల్ కార్మికుల సమ్మె

**గూడూరు, పెన్ పవర్,జూలై 18**

గూడూరులో మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కొనసాగుతోంది. సీఐటీయూ ఆధ్వర్యంలోని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ పిలుపు మేరకు ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె 60వ రోజుకు, పారిశుద్ధ్య కార్మికుల సమ్మె 3వ రోజుకు చేరుకుంది. జి.ఓ.36 ప్రకారం జీతాల పెంపు, 17 రోజుల సమ్మెకి సంబంధించి జి.ఓ.ల విడుదల, ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్ల పెంపు, మరణించిన,అనారోగ్యంతో ఉన్న ఉద్యోగుల కుటుంబాలకు ఉద్యోగావకాశం కల్పించాలి వంటి డిమాండ్లపై కార్మికులు ఆందోళనను ఉధృతం చేశారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా శిబిరంలో నిరసనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధారా కోటేశ్వరరావు, జోగి శివకుమార్, బి.వి. రమణయ్య, గూడూరు మణి, అల్లం శాంతి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



